క్లుప్తంగా

ఆలయాల అభివృద్ధికి కృషి



ప్రత్యేక పూజల్లో నీలం మధు, నాయకులు

పటాన్‌చెరు టౌన్: నూతన దేవాలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం పెంపొందుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో విద్యా గణపతి పంచాయతన దేవాలయ ప్రథమ వార్షికోత్సవానికి రూ.2 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వార్షికోత్సవ నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, రవీందర్‌రెడ్డి, నరేందర్‌యాదవ్, ఉమ మహేశ్వర్‌రావు, వేంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, గోవింద్, వెంకటేశ్, నగేష్, పర్మరెడ్డి, చరణ్, వార్షికోత్సవ నిర్వాహకులు, ఎస్ఎంఆర్ యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

మద్దతుధర పెంపుతో ప్రయోజనం



పరామర్శిస్తున్న జన్‌వాడే సంగప్ప

నారాయణఖేడ్: ధాన్యంతో పాటు మెట్ట పంటల మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచడంతో మెట్టపంటలు అధికంగా సాగుచేసే జిల్లా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప తెలిపారు. గురువారం నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక అన్ని పంటలకు మద్దతు ధరలు 80 నుంచి 100 శాతం పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులకు ఎకరాకు రూ.20వేల రాయితీ ఇస్తోందని తెలిపారు. అనంతరం బోరంచలో నల్లపోచమ్మ, చల్లగిద్ద తండాలో భవానీమాత ఆలయాలను సంగప్ప దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల పరిధిలోని మాద్వార్ తండాలో రమేష్ కుమారుడు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందగా తండాకు వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బన్సీలాల్, ఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, సంజీవ్‌పటేల్, రాజుగౌడ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం



మృతుడి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న దామోదర రాజనర్సింహ

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పోతులబోగుడా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బక్క ఆనంద్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా గురువారం గ్రామానికి చేరుకొని మృతుదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానంటూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి, అల్లాదుర్గ్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సురేష్ ఉన్నారు.

అప్రోచ్ రోడ్డు పరిశీలన



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట్ సమీపంలోని సల్పాలవాగుపై నూతనంగా నిర్మించిన వంతెనకు ఇరుపక్కలా తారుతో అప్రోచ్‌రోడ్డు పనులను రెండు రోజుల క్రితం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహ్మారెడ్డితో కలిసి గురువారం రోడ్డును పరిశీలించారు. ఈ మార్గం గుండా నారాయణఖేడ్, సిర్గాపూర్, కల్హేర్, కంగ్టి మండలాలతో పాటు పొరుగున ఉన్న కామారెడ్డి జిల్లా, కర్ణాటకలోని ఔరాద్ ప్రాంతాలకు రాకపోకలు సాగుతుంటాయి. మూడేళ్ల కిందట వాగుపై భారీవంతెనను నిర్మించారు. ఇరుపక్కలా రోడ్డు నిర్మించకపోవడంతో గోతులమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా వర్షాకాలాల్లో తరచూ వాహనాలు దిగబడుతూ రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రస్తుతం అప్రోచ్ రోడ్డును నిర్మించడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా చెరువుల పండగ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు చెరువుల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రంగురంగులతో బండ్లను అలంకరించి ఊరేగింపుతో పాటు మహిళలు బోనాలతో ర్యాలీగా వెళ్లి గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు.



పటాన్‌చెరు: ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



జోగిపేట: ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న నాయకులు



నారాయణఖేడ్‌లో..



సంగారెడ్డి టౌన్‌లో..



ఝరాసంగంలో..



కంగ్టిలో..



కంగ్టిలో..



సంగారెడ్డి మున్సిపాలిటీలో..



మనూరులో..



కోహీర్‌లో..

'మిషన్ కాకతీయ' దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మిషన్ కాకతీయ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల గ్రామంలోని ఎర్రచెరువు కట్టపై గురువారం నిర్వహించిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పట్టుదలతో గ్రామాల్లోని చెరువులు మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో చెరువులు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చెరువుల్లో చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సీఎం కేసీఆర్ చర్యలు చేపట్టారని తెలిపారు. అనంతరం చెరువు కట్టపై ఉన్న కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి గంగమ్మకు పూలు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చెరువుల అభివృద్ధి



రామచంద్రాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి తాళ్ల చెరువు కట్టపై నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి చెరువు కట్ట వరకు బోనాలు, బతుకమ్మలతో కలిసి వెళ్లారు. తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్‌లు రవీందర్‌రెడ్డి, లచ్చిరాంనాయక్, శ్రీశైలంయాదవ్, కార్పొరేటర్ పుష్ప, బీఆర్ఎస్ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

సాగునీటితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): సాగునీటితో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దగోపులారం బుగ్గ రామన్న చెరువు గట్టుపై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. బుగ్గ రామన్న చెరువుగట్టుపై మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ సాగునీటి ద్వారా పంటలు బాగా పండి దిగుబడి సాధించి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా గోపులారం సర్పంచ్ కీర్తికుమారి, ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకుమార్, ఎంపీఓ అంజలిదేవి, మండల ప్రధానకార్యదర్శి శశికుమార్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అనంద్, ఆయా గ్రామాల



గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు

ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని దేవునూర్ రైతువేదిక భవనంలో శుక్రవారం ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ చేతుల మీదుగా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఏఓ మహేష్‌చౌహాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకుకు రూ.2790 మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎకరాకు 8 క్వింటాళ్ల చొప్పున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నారాయణఖేడ్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తుర్కాపల్లిలో గురువారం చెరువుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, డీపీఓ సురేష్ మోహన్‌లు హాజరై అందంగా అలంకరించిన ఎడ్లబండిపై చెరువు వరకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన రైతుల జీవితాలను మార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో మరెక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సర్పంచ్ స్రవంతి పరమేశ్వర్, ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్



ఎడ్లబండిపై ప్రదర్శనగా వెళ్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాయకులు

నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పరమేశ్వర్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు అంజాగౌడ్, ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి గురువారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆర్థిక, వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. సమన్వయంతో పని చేస్తూ మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, వైస్ చైర్మన్ ఖాజాఖాన్, డైరెక్టర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ప్రజాగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సంగారెడ్డి అర్బన్: ప్రజాసమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 11న నిర్వహించనున్న సీపీఐ ప్రజాగర్జన బహిరంగసభ చలో కొత్తగూడెం ప్రజాగర్జన వాల్‌పోస్టర్లను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్‌ఖాన్, నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీహెచ్ కాశీనాథ్, నాయకులు రవిశంకర్, ముజాహిద్, మహేష్, మోహన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **గ్రామకంఠం స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించాలి**

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామకంఠం స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించాలని అల్లీనగర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీనగర్ గ్రామ పరిధిలోని గ్రామకంఠం స్థలాలను ప్రజావసరాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం సర్పంచ్, ఈఓలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామకంఠం స్థలాలను పరిశ్రమలకు కేటాయించేందుకు కొంతమంది యత్నిస్తున్నారన్నారు. పరిశ్రమలకు కేటాయిస్తే తాము చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డుసభ్యుడు పూజారి వీరేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఇమ్రాన్**

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఇమ్రాన్‌ను గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించిన కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టే పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తానన్నారు.

◆ **ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం**

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండలంలోని పటేల్‌గూడ పరిధిలోని హరివిల్లు టౌన్‌షిప్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానంద్, సర్పంచ్ శ్రీకాంత్, దేవాలయ కమిటీ చైర్మన్ మహేష్ పటేల్, హరివిల్లు టౌన్‌షిప్ అధ్యక్షులు రాకేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ, నాయకులు శ్రీనివాస్‌చారి, రాజు, రమేష్ పాల్గొన్నారు.

◆ **రైలు ప్రమాద మృతులకు నివాళి**



సంగారెడ్డి అర్బన్: ఇటీవల ఒరిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి అర్పిస్తూ గురువారం రాత్రి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు సంఘీభావంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఢిల్లీలో సాక్షి అనే అమ్మాయిని పొడిచి చంపిన దుండగులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. భారతదేశ రెజ్లర్లకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

◆ **సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు**



హత్నూర (సంగారెడ్డి): సొంత ఊరిలో చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలన్న తపనతో మండలం పరిధిలోని సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పూర్వ విద్యార్థులు చదువులతల్లి సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మీనరేందర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులైన 1997–98 బ్యాచ్ విద్యార్థులు సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపసర్పంచ్ పుట్టి వసంతవీరేశం, విద్యాకమిటీ చైర్మన్ పుట్టి కృష్ణ, ఎంపీటీసీ లక్ష్మి బీమ్లునాయక్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు నర్సింలు, పూర్వ విద్యార్థులు అనంతరామాగౌడ్, మోహన్, యాదగిరి, ఆసిఫ్, ఖలీల్, బీరప్ప, సంతోష్, శ్రీకాంత్ గౌడ్, గంగయ్య, నాయకులు కనకచారి, నాగరాజు పాల్గొన్నారు.

◆ **చట్టాలపై అవగాహన తప్పనిసరి**

సంగారెడ్డి టౌన్: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. గురువారం సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో విద్యార్థులతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవ హక్కులు తెలుసుకొని సమస్యలకు న్యాయపరమైన సేవలు పొందాలన్నారు. ఎలాంటి న్యాయసాయం కావాలన్నా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా ప్రాంగణ ఇన్‌చార్జి సుకన్య, మెడికల్ కళాశాల విద్యార్థినులు, ట్రైనీ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

◆ **సివిల్ సర్వీసెస్ పరీక్షకు శిక్షణ**

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్‌కు శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు ఎస్టీ అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్లో దరఖాస్తులు తీసుకుంటున్నట్లు. అభ్యర్థులకు ఆబ్జెక్టివ్ టైప్, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేసి శిక్షణ ఇస్తామని తెలిపారు. http://rtudycirce.cff.gov.in, http://ted.teanfana.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ఈ నెల 9 నుంచి జూన్ 8వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 6281766534 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

◆ **బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి**

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇబ్రహీం మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఇబ్రహీం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

◆ **అకలాయి తండాలో కంటి వెలుగు శిబిరం**

నారాయణఖేడ్: మండల పరిధిలోని అకలాయి తండా గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మిబాయి, ఎంపీటీసీ సునీతరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటిఅద్దాలను అందజేశారు.

◆ **ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలి**

సదాశివపేట(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ బడ్జెట్ పెంచడంతో పాటు అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అదిలాబాద్ జిల్లాలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న జీపుజాత కరపత్రాన్ని గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శశికళ, యేసుమణి, భ్రమరాంబ, అరుణ, ప్రమీల, మారతమ్మ, వనిత, స్వప్న, సుశీల తదితరులు పాల్గొన్నారు.

◆ **అందుబాటులో ఎరువులు విత్తనాలు**

రాయికోడ్(అందోల్): వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేసే పంటలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

◆ **వయోపరిమితి పెంచాలి**

నారాయణఖేడ్: కులవృత్తులను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందజేయడం శుభపరిణామమైనా వయోపరిమితిని 65ఏళ్లకు పెంచాలని నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా సమన్వయకర్త నరేందర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. కులవృత్తులు చేసుకుని జీవిస్తున్న వారు 70ఏళ్లు దాటినా వృత్తిని చేసుకుంటున్నారన్నారు. యువత ప్రభుత్వ ప్రోత్సాహం కరువై చేతి, కులవృత్తులను వదిలి ఇతర పనులు చేసుకుంటున్నారని తెలిపారు. కులవృత్తుల వారికి 18 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న వారే అర్హులుగా గుర్తించడం సమంజసం కాదన్నారు. వయస్సును 18 నుంచి 65ఏళ్లకు పెంచాలని కోరారు.

◆ **రేపు జాబ్‌మేళా**

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఈ నెల 10న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సిద్దారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం ఈ జాబ్‌మేళా నిర్వహిస్తుందన్నారు. డిగ్రీలో బీఎస్సీ పూర్తి చేసిన వారు లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఉదయం 9 గంటలకు కళాశాలలో జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. జిరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నారు. జాబ్‌మేళాలలో ఎంపికైన వారికి అదే రోజు అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు సిద్దారెడ్డి తెలిపారు.

◆ **విద్యార్థులకు బస్‌పాస్‌ల జారీ**

సంగారెడ్డి టౌన్: ఉమ్మడి మెదక్ జిల్లాలోని విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించిన బస్సులను జారీ చేస్తున్నామని ఆర్టీసీ డిపో రీజినల్ మేనేజర్ సుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్‌పాస్‌లకు సంబంధించిన అన్ని రకాల విద్యా సంస్థలు కాలేజీల కోర్సులు, వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో డిపోలలో కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు.

◆ **సాయిబాబా ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఇశ్రితాబాద్ శివారులోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి రాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ **టీజీ సెట్‌లో విద్యార్థుల ప్రతిభ**



జహీరాబాద్ టౌన్: 2023 విద్యాసంవత్సరానికి గురుకుల ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ సెట్ ప్రవేశ పరీక్షలో మండల పరిధిలోని తుంకుంట ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని హెచ్ఎం గౌతంకుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు పొందారని చెప్పారు. రుషి, స్వస్తిక, సుప్రియలు 93 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించారన్నారు. స్నేహ, లాస్యప్రియ, కార్తీక్‌కుమార్ మంచి ర్యాంక్‌లు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ఓనంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ప్రభలత, వైస్ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు తిప్పరాజు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం అందజేత**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో సర్పంచ్ కుత్బోద్దీన్ గ్రామానికి చెందిన శ్రీశైలం కుమార్తె పూజ వివాహం మొగుడంపల్లిలో గురువారం జరిగింది. వివాహానికి హాజరైన సర్పంచ్ వధువుకు రూ.5వేల నగదును అందజేశాడు. గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం చేస్తానని తెలిపాడు.

◆ **బీఆర్ఎస్‌తోనే చెరువులకు పూర్వ వైభవం**

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ హయాంలోనే చెరువులకు పూర్వవైభవం వచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు అన్నారు. చెరువుల పండగలో భాగంగా చిట్కుల్ గ్రామంలో గ్రామ పంచాయతీ నుంచి చెరువుకట్ట వరకు డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. అనంతరం చెరువు కట్టపై పూలు, మామిడాకులతో అలంకరించి స్థానిక గ్రామ దేవతకు చెరువు నీటికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలోనూ చెరువులు నిండుకుండలా ఉన్నాయన్నారు. నిరంతరం ప్రభుత్వం అందించే కరెంటు, సాగునీరు, పంటకు పెట్టుబడి, రైతుబీమా, రైతుబంధు పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా మార్చారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో దేశం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. కార్యక్రమంలో మల్లేశం, కార్యదర్శి కవిత, వార్డుసభ్యులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చాకలి వెంకటేశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గారెల శ్రీను, సంఘం సభ్యులు జనార్దన్, మల్లేష్, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **మినరల్ వాటర్ ఏర్పాటు**

పటాన్‌చెరు టౌన్: రైతుల, ప్రజల దాహార్తి తీర్చేందుకు మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేసినట్లు బీజేపీ మాజీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో మార్కెట్ యార్డ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి ఉచిత మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కో-కన్వీనర్ శ్రీనివాస్‌గుప్తా, పటాన్‌చెరు పట్టణ అధ్యక్షులు నాగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత, నాయకులు మల్లేష్, భూపాల్‌రెడ్డి, రమేష్ గుప్తా, కటిక శ్రీను, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోలేదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి అన్నారు. గురువారం భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో చెరువులను సైతం కబ్జాలు చేస్తున్నారని వాపోయారు. తెల్లాపూర్, అమీన్‌పూర్ మున్సిపాలిటీల పరిధిలో సైతం చెరువుల భూములు కబ్జాలు అవుతున్నాయన్నారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి చెరువులను కబ్జాలను కాపాడాలని కోరారు.

◆ **17న ఖేడ్‌లో మెగా జాబ్‌మేళా**

నారాయణఖేడ్: ఖేడ్‌లోని మా ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 17న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. ఖేడ్ ప్రాంత నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.